విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 02, సెప్టెంబరు -2024 4 పేజీలు

నేడు విద్యా సంస్థలకు సెలవు

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సెప్టెంబర్ 2 వ తేదీ సోమవారం జిల్లాలోనిఅన్నిప్రభుత్వప్రైవేటు విద్యాసంస్థలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ .ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశంవున్న దృష్ట్యా నెల్లూరుజిల్లా పరిది లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు జూనియర్ కాలేజీలకు ప్రభుత్వ శెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ ఓప్రకటన చేశారు.

ఎస్ఈఐఎల్ ఎనర్జీకి రెండు ప్రతిష్టాత్మక

ఇండియా సిఎస్ఆర్ అవార్డులు

విశాలాంధ్ర-ముత్తుకూరు : భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (ఐపిపి) ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ (సెయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్) రెండు ప్రతిష్టాత్మక కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ సస్టైనబిలిటీ అవార్డులను గెలుచుకున్నట్లు ఆదివారం ప్రకటించింది. ఉత్తమ ఆరోగ్య సంరక్షణ,వెల్నెస్ ప్రోగ్రామ్ విభాగంలో ఒక అవార్డు, 'బెస్ట్ ఎన్విరాన్‌మెంటల్లీ సస్టైనబుల్ ప్రోగ్రామ్ కేటగిరీలో మరో అవార్డును అందుకుంది. ఢిల్లీలో జరిగిన 'ఇండియా సి ఎస్ ఆర్, సస్టైన బిలిటీ కాన్క్లేవ్ 2024 సందర్భంగా ఈ అవార్డులను కంపెనీకి అందించారు. కంపెనీ తరపున సిఎస్ఆర్‌హెడ్ ఆల్బర్ట్ డేవిడ్ పీటర్, కంపెనీ కార్యదర్శి రాజీవ్ రంజన్ ఈ అవార్డులు అందుకున్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాల ద్వారా కమ్యూనిటీకి అందిస్తున్న అత్యుత్తమ సహకారానికి ఈ గుర్తుంపు లభించింది. కంపెనీ యొక్క సి ఎస్ ఆర్ కార్యక్రమాలు గత ఏడాదిలో 1,00,000 కంటే ఎక్కువ మంది కమ్యూనిటీ సభ్యులకు లబ్ది చేకూర్చాయి.ఈ సందర్భంగా కంపనీ సీఈవోరాఘవ్ త్రివేది మాట్లాడుతూ... ఈ అవార్డులను గెలుచుకున్నందుకు తమ బృందానికి అభినందనలు తెలిపారు. ఇండియా సిఎస్ఆర్, సస్టైన బిలిటీ అవార్డులను అందుకోవడం మా కార్యకలాపాల రంగంలో స్థిరమైన అభివృద్ధి, సమాజ సాధికారత పట్ల మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. అగ్రగామి కమ్యూనిటీ కార్యక్రమల ద్వారా గ్రామీణ ప్రాంతల్లో ప్రాథమిక ఆరోగ్య సంం్క్షణను మెరుగు పరిచాం. దీంతో వారికి నాణ్యమైన సంరక్షణ సేవలు దగ్గరయ్యాయి. అంతేకాకుండా, మా సుస్థిరత కార్యక్ర మాలు కర్బన ఉద్గారాల తగ్గింపునకు తోడ్పడ్డాయి. మా సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా సమీప ప్రాంత ప్రజలకు మరింత మద్దతు ఇవ్వడానికి అంకితభావంతో ఉన్నామ ని ఆయన తెలిపారు.మొబైల్ మెడికల్ యూనిట్ (ఎంఎంయు), కమ్యూనిటీ ఎమర్జెన్సీ అంబులెన్స్ సర్వీస్, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, ఆర్ఓ వాటర్ సప్లై ప్లాంట్లు, ప్రజారోగ్య కేంద్రాలకు వైద్య పరికరాలను అందించడం, ఉచిత కంటి పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ, ఆడియోమెట్రీ శిబిరాలు నిర్వహించడం వంటి వాటిని నిర్వహించడం కోసం మొదటి అవార్డు (ఉత్తమ ఆరోగ్య సంరక్షణ అండ్ వెల్నెస్ ప్రోగ్రామ్ అవార్డు) అందుకుందన్నారు.రెండవ అవార్డు(బెస్ట్ఎన్విరాన్‌మెంటల్లీ సస్టైనబుల్ ప్రోగ్రామ్ అవార్డు) సమర్థవంతమైన డీకార్బనైజేషన్ కార్యక్రమాలకు అందుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, అంగన్‌వాడీలు, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, ఐ ఆర్ సి ఎస్ నెల్లూరు వంటి సంస్థలకు రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లను, నేలటూరుపాలెం కోసం సోలార్ స్ట్రీట్‌లైట్లు అందించింది. ప్రభుత్వ కార్యాలయాల వద్ద మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లను (80 ఎకరాల్లో 32,000 మొక్కలు నాటడం) నిర్వహించింది. వీటిలో పోలీస్ పరేడ్ గ్రౌండ్స్, డికెడబ్ల్యు కళాశాల తదితరాలు ఉన్నాయి.

అభివృద్ధి, సంక్షేమ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

వెనుకబడిన మర్రిపాడు అభివృద్ధికి విశేష కృషి

విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఆనం, వేమిరెడ్డి

విశాలాంధ్ర-మర్రిపాడు : మండలపరిధిలోని కృష్ణాపురం గ్రామంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డికి టీడీపీ నాయకులు, ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామంలో రూ. 2.65 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవంలో భాగంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మొక్కలు నాటి నీళ్లు పోశారు.ఈ సందర్భంగా మీడియాతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతు జిల్లాలోనే మర్రిపాడు మండలం వెనుకబడిన మెట్ట ప్రాంతమని, రానున్న పదేళ్లలో అభివృద్ధికి నెల్లూరు జిల్లాలో తలమానికంగా మర్రిపాడు మండలాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానన్నారు.మండలంలో జాతీయ రహదారులతో పాటు మరో నూతన జాతీయ రహదారి, రైల్వే ప్రాజెక్టులు, సాగునీటి ప్రాజెక్టులతో మండల రూపు రేఖలు మరి అభివృద్ధిలో అగ్రగామిగా పరుగులు పెడుతుందని తెలిపారు. మండలానికి సోమశిల జలాలను అందించి ప్రతి ఎకరాను సస్యశ్యామలం చేయడమే నా మొదటి ఆశయం అని మంత్రి ఆనం స్పష్టం చేశారు.ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ పనులు త్వరలో పున ప్రారంభించి

2

రాజకీయాల్లో ఉన్నంత కాలం జగనతోనే నా పయనం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పార్టీని నాయుకుడిని మోసం చేసి ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్సీలను, ఎంపీలను ఎప్పటికీ ప్రజలు విశ్వరించరు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లాకార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవని వారిని గౌరవించి సామాజిక న్యాయంలో భాగంగా అణచి వేయబడు తున్న వర్గాల వారిని సైతం గుర్తించి రాజ్యసభ,శాసనమండలికి పంపితే పదవులను అనుభవించిన వాళ్ళే జగన్ని మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబు హామీలను అమలు చేయలేక పార్టీ పిరాయింపులను ప్రోత్సహించి..డైవర్షన్ పాలిట్రిక్స్ చేస్తున్నారు. అమ్మఒడి ఇప్పటి వరకు ఇవ్వలేదు.ఉచిత బస్సు, ఉచిత గ్యాస్అనిచెప్పిఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చెయ్యలేదు.నమ్మకద్రోహం చేసిన వారికి భవిష్యత్తు ఉండదనే విషయాన్నీ పార్టీ మారే వాళ్ళు గుర్తు పెట్టుకోవాలి.పెద్దలు బల్లి దుర్గా ప్రసాద్ ని టీడీపీ నిర్లక్ష్యం చేస్తే2019లో జగన్ టికెట్ ఇచ్చిఎంపీగాగెలిపించుకున్నారు.అయన మరణంతరం బల్లి కళ్యాణ్ చక్రవర్తికి ఎమ్మెల్సి ఇచ్చారు. అలానే బీదా మస్తాన్ రావుని గౌరవించి పార్టీలో చేరగానే రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చారు.అధికారం కోసం నేడు వారు పార్టీ మారాలను కోవడం దారుణమన్నారు. టీడీపీ నిర్లక్ష్యం చేసిన వారిని జగన్ అక్కున చేర్చుకుని పదవులు ఇస్తేవాళ్లే ఇప్పుడు జగన్నిమోసం చేస్తున్నారు. ఏ ఉద్దేశ్యంతో వీరు పార్టీలు మారుతున్నారో చెప్పాలి.అలాగే తనపై వస్తున్న కొన్ని ఉదంతాలను ఆయన కొట్టిపారేస్తూనేనురాజకీయంగా రాజకీయాల్లో ఉన్నంతకాలం జగన్మోహన్ రెడ్డివెంటేఉంటానని అందులో ఎటువంటి సందేహంలేదని ఆయన స్పష్టం చేశారు.

గణపతి మండప నిర్వాహకులు నియమాలు పాటించాలి- ఎస్పీ కృష్ణకాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గణపతి మండప నిర్వాహకులు పాటించవలసిన వారికి యస్పికృష్ణకాంత్ పలు సూచనలు చేశారు.గణపతి మండపానికి అమర్చిన విద్యుత్ తీగలు ఎవ్వరూ అనవసరంగా ముట్టకుండా చూడవలెను. షార్ట్ సర్క్యూట్ కాకుండా వైరు కనెక్షన్సరిగా అమర్చిఉండేటట్లు జాగ్రత్తలు తీసుకొనవలెను. ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే బల్బులు వాడకూడదు. పైన కవర్ లేని హాలోజన్, లాంప్లను వాడవద్దు. కనీసం ముగ్గురు వాలంటీర్లు రాత్రిపూట మండపంలో నిద్రించాలి. మండపముల సమీపమునకు పందులు, కుక్కలు మొదలగు జంతువుల రాకుండ నిరోధించవలెను. మండపం స్టేజి క్రింద ఖాళీ స్థలమును చెక్కతో మూసి ఉంచవలెను.మండపము వద్ద టపాకాయలుగాని, అగ్నికికారణమగు వస్తువులను గానిఉండ నివ్వరాదు. మండపము వద్ద జరుపు కార్యక్రమాలు రోడుపై పోవు వారికి అసౌకర్యం కలిగించకుండా చూసు కొనవలెను. ఒకవాలంటీర్గన సమూహమును క్రమబద్ధీకరిం చునట్లు మండప నిర్వహకులు తగుచర్యలు తీసుకోవాలి.మండపాన్ని మూసేందుకు ముందు ప్రతి రాత్రి విగ్రహం వద్ద వెలిగించి వున్ననూ నేత దీపాల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేనిచో దీపం క్రిందపడి అగ్ని ప్రమాదం జరిగే అవకాశముందని గమనించవలెను. గణేష్ మండపం వద్ద కొత్తవస్తువులు గాని,బ్యాగ్లు కాని,బ్రీఫ్కేసులుగాని,బొమ్మలు తదితర అనుమాన స్పద వస్తువులను ఉన్నచో అట్టివానిలో ప్రేలుడు పదార్థాలు వుండే అవకాశం ఉంది. అందువలన మండవ నిర్వాహకులు ప్రతిరోజు మండపమును సోదాచేసి వాటిని పరిశీలించి ఏదైన అవసరమున్నచో వెంటనే సంబంధిత పోలీసు వారికి తెలియ పరచవలెను.గణేష్ మండపమునకు పూజ నిమిత్తం వచ్చే భక్తులు గాని, మరేఇతర వ్యక్తులుగానితమ వెంటతీసుకువచ్చేలగేజ్ పార్సల్ మొదలగు వాటిని అనుమతించరాదు.మండపం దగ్గరలో ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా మండవ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవలెను.మండపం వద్ద వాహనం ఒకరోజు కంటే ఎక్కువకాలం పార్కేయబడి వుండి అనుమానాస్పదంగా కనిపించినచో అట్టి విషయాన్ని పోలీసువారికి తెలియ జేయవలెను.కీడుతలపెట్టేవ్యక్తులపై దృష్టియుంచి వారిని దూరంగా వుంచడమే కాకుండా అట్టి వ్యక్తుల గూర్చి మండపం వద్ద డ్యూటీలో వున్న పోలీస్ సిబ్బందికి తెలియ జేయాలి. నిబంధనలకు అముగుణంగా లౌడ్ స్పీకర్లను ఖచ్చితంగా రాత్రి 10 గం॥ల నుండి ఉదయం 6 గంటల వరకు వినియోగించరాదు.గణేష్ మండపాలలో పేకాట ఆడకుండా, ఎవరూ మత్తుపదార్థాలు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలి. మండపమువద్దఇసుకబస్తాలను నీటి బక్కట్లను అగ్నినిరోధకంగా ఉంచవలెను. సోషల్ మీడియా వాట్సాప్ మాధ్యమాల ద్వారా వచ్చే పుకార్లను నమ్మవద్దు. వాటిని ఎట్టిపరిస్థితులలో ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు.ఏదైనా అత్యవసర సమయాల్లో 112 లేదా స్థానిక పోలీసులను సంప్రదించగలరని ఎస్పీ సూచించారు.

అభివృద్ధి, సంక్షేమ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

(మొదటి పేజీ తరువాయి)

పడమటి నాయుడు పల్లి, పొంగూరు రిజర్వాయర్లను పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందిస్తాం చెప్పారు.సోమశిల జలాశయాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది గత ప్రభుత్వం సోమశిల జలాశయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, జలాశయ భద్రతకే ముప్పు ఉందని టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే సోమశిల జలాశయం పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి సోమశిల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం హర్షనియమన్నారు. మర్రిపాడు మండలం కృష్ణాపురంలో ఆసుపత్రి నిర్మాణంతో మెట్టప్రాంత వాసులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని విశాలమైన ఆసుపత్రి నిర్మాణంతో పాటు వైద్యులు, సిబ్బంది నివాసాల కోసం మూడు ఎకరాలు స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు.అంతేకాకుండా మండల ప్రజలు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచే బాధ్యతను తీసుకోవాలి.పాఠశాలలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు తప్పనిసరిగా మొక్కలు నాటాలని అన్నారు గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనుల్లో స్థానిక నాయకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.

తాగునీటి ఇబ్బందులు తీర్చాలనే లక్ష్యం తోనే వాటర్ ప్లాంట్లు ఏర్పాటు :ఎంపీ వేమిరెడ్డి

ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ ఆనం రామనారాయణ రెడ్డి మంత్రిగా ఉండటం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టంమని అన్నారు. గ్రామాల్లో ప్రజల తాగునీటి ఇబ్బందులు తీర్చాలనే లక్ష్యంతోనే సేవా భావంతో మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. 2017సం "లోనే ఉదయగిరిలో ఆర్ఓ ప్లాంట్‌లు ప్రారంభించామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పనులను పెద్ద పీట వేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ మెట్ట ప్రాంతానికి ఆసుపత్రి నిర్మించేందుకు నిధులు మంజూరు చేసిన సీఎంకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. అనంతరం బ్రాహ్మణ పల్లి లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లను మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ పెంచలయ్య,ఆర్డీఓ మధులత, టీడీపీ నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ పుట్టం బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి,తాళ్లూరి గిరినాయుడు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు, టీడీపీ మాజీ కన్వీనర్ శాఖమూరి నారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు గంగినేని శ్రీనివాసులు నాయుడు, శేషం హాజరత్ యాదవ్, వనిపెంట సుబ్బారెడ్డి, చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు,మంచాల హరిబాబు,టీడీపీ జనసేన, కూటమి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వివిధ అంశాలపై శిక్షణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని స్థానిక స్వర్ణ ప్యాలెస్‌లో బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విధ్యాసంస్థలలి వారి ఆధ్వర్యంలో ఆదివారం టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సైకాలజిస్ట్ లు వెంకట దిలీప్, స్ఫూర్తీ లు పాల్గొని నేటి సమాజానికి అనుగుణంగా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ఎలా ఉండాలనే దానిపై...వారి విలువైన సలహాలు, సూచనల ను ఉపాధ్యాయులకు తెలియజేశారు. అలాగే బి ఆర్ ఆక్స్ ఫర్డ్‌లి విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ... నేటి తరం విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీయాలని..తగు సూచనలు,సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ అక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు, షియాజ్,రాంబాబు,కందుకూరు స్కూల్ డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్, సునీత,కనిగిరి %దీ.=% ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ మరియు కందుకూరు,కనిగిరి విద్యాసంస్థ ల ఉపాధ్యాయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

సోమశిల జలాశయం పనుల్లో జాప్యాన్ని ఉపేక్షించం : మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సోమశిల జలాశయం రక్షణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం సోమశిల జలాశయంలో జరుగుతున్న ఆఫ్రాన్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా సోమశిల భద్రత విషయమై గత ప్రభుత్వంతో ఏకధాటిగా పోరాటం చేశానని, అయినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత ప్రభుత్వం 97 కోట్లు అభివృద్ధి పనులకు విడుదల చేసినా కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించక పోవడంతో పనులు నిలిచిపోయాయని చెప్పారు. ఇంకా సుమారు 75 కోట్ల మేర పనులు చేయాల్సి ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల భద్రతపై దృష్టి పెట్టిందని, స్వయంగా ముఖ్యమంత్రే సోమశిల జలాశయాన్ని సందర్శించి పనులు మొదలు పెట్టాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. పనులు చేస్తామనిహామీ ఇచ్చిన కాంట్రాక్టర్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నా కాంట్రాక్టర్సహకరిం చడంలేదన్నారు.నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు.మాప్రభుత్వానికి కాంట్రాక్టర్లు ముఖ్యం కాదని సోమశిల భద్రతే లక్ష్యమని, అభివృద్ధి పనులనువేగంగా పూర్తి చేసిసోమశిల జలాశయం ద్వారా రైతాంగానికి సాఫీగా సాగునీరు అందించడమే

తమ ప్రధానలక్ష్యంగామంత్రిచెప్పారుసోమశిల జలాశయం ఆఫ్రాన్ పనులు మొదలు పెట్టాలని సూచించినప్పటి నుంచి 45 రోజులు గడుస్తున్నా కాంక్రీటు పనులు అనుకున్న స్థాయిలో కాంట్రాక్టర్ చేపట లేదన్నారు. సీఎంసోమశిలలోపర్యటించినప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం 2వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ మాత్రమే వేశారన్నారు. సోమశిలఅభివృద్ధిపనులజాప్యంపైకలెక్టర్, అధికారులతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిపనులువేగంగాజరిగేలా నిర్ణయం తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. సోమశిల భద్రత, రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా అభివృద్ధి పనుల విషయంలో సీఎంతో చర్చించి నిర్ణయంతీసుకుంటామని మంత్రి చెప్పారు.మంత్రి వెంట ఇంజనీరింగ్ అధికారులు ఎంవిరమణారెడ్డి,బివిరమణారెడ్డి,ఆర్డీవో మధులత, డిఎఫ్ఓ చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలని కలెక్టరేట్ ఎదుట ఎస్‌టీయూ నిరసన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌లో సెప్టెంబర్ 1 2004 ప్రవేశపెట్టిన కంట్రీ బ్యూటరీ పెన్షన్ విధానానికి నిరసనగా ఆదివారం సాయంత్రం ఎస్‌టియు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎస్‌టియు నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై అశోక్ బాబు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు గొడ్డలి పెట్టుగా ఉన్న సిపిఎస్ ను గాని, జిపిఎస్‌ను గాని, యుపిఎస్‌ను గాని రద్దు చేయాలని ,కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసే ఏ పెన్షన్ విధానాన్ని అంగీకరించేది లేదని మాట్లాడటం జరిగినది. జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజ మనోహర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల నుండి ప్రతినెల తమ జీతం నుండి వసూలు చేసే చందాలు ఆపేసి 2004 సెప్టెంబర్ 1కి ముందు ఉన్నటువంటి పాత పెన్షన్విధానాన్నిప్రవేశపెట్టాలని మాట్లాడటం జరిగినది. జిల్లా ఆర్థిక కార్యదర్శి కే.నరసింహ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగ,

ఉపాధ్యాయ వర్గానికి ఏ ప్రభుత్వమైనా సంతోష దాయకమైన నిర్ణయాలు మాత్రమే ఉండాలని మాట్లాడటంజరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి సుమన్, జిల్లా ఉపాధ్యక్షులు యన్.వెంకటేశ్వర్లు, నెల్లూరు నగర్ అధ్యక్షులు పి నారాయణరెడ్డి, యన్.కల్పనా దేవి, పిదీప్తి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన తలతోటి మస్తాన్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాష్ట్రమంత్రి బాల వీరాంజనేయ స్వామిని ఆదివారం తన నివాసంలో కందుకూరు పట్టణానికి చెందిన తల తోటి మస్తాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుకూరుకి చెందిన అంబటి మాధవ రావు, జరుగుమల్లి మండలం సదుగుపాడు గ్రామానికి చెందిన పర్రె వెంకటకృష్ణ హైదరాబాద్లో కొన్ని రోజుల కిందట యాక్సిడెంట్ అయ్యి చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని స్వామిని కోరినట్లు మస్తాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సింగరాయకొండ పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి రామకృష్ణ, కె రాజు,టిడిపి నాయకులు భూసిరాజు, గుమ్మడి మాల్యాద్రి, భూసి మాల్యాద్రి ఉన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం.: U65922MH2005PLC272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం - 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత, హామీ దారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు & రుణఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	ఆస్తి వివరాలు	స్వాధీనత తేదీ & రకం
1	నేలపాటి వెంకటేష్ నేలపాటి లక్ష్మీకాంతమ్మ LP0000000070587	18-అక్టోబర్-2022 05-అక్టోబర్-2022 నాటికి రూ.589534	సర్వే నం.20011 గూడవల్లూరు, అసెస్‌మెంట్ నం.05, కొండాపురం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524 239	భౌతిక స్వాధీనత; తేదీ: 28-ఆగస్టు-2024
2	శశికుమార్ చింతలపాటి, సాయి ప్రశాంత్ చింతలపాటి, విజయలక్ష్మి చింతలపాటి LP0000000029904	17-నవంబరు-2022 05-నవంబరు-2022 నాటికి రూ.1173695	సర్వే నం.371, గోడపై డోర్ నం.1230, అసెస్‌మెంట్ నం.159, బిట్రగుంట గ్రామం, గ్రామ పంచాయతీ, మనుబోలు మండలం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524405	భౌతిక స్వాధీనత; తేదీ: 31-ఆగస్టు-2024

తేదీ : 02.09.2024
ప్రదేశము : నెల్లూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఫించన్లు పంపిణీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చి నగర పంచాయితీ పరిధిలో వర్షం సైతం లెక్క చేయ కుండా ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి ఇంటింటికీ వెల్లి వృద్దులకు, వితంతువులకు అంగవైకల్యం గల వారికి తెల్లవారుజామున నుంచే ఫించన్లు పంపిణీ చేశారు.ఈ పింఛన్ల పంపిణీ ఊరూవాడా పండుగలా నిర్వహిం చారు. ఈ సందర్బంగా కమిషనర్ పలకరించిన విధానం ఎంతగానో ఆకట్టుకుంది. అక్కా ...అవ్వా .. అన్నా.. తాత ..చెల్లి.. తమ్ముడు బాగున్నారా... సంక్షేమ పథకాలు అందుతు న్నాయా.. ఆరోగ్యం ఎలా ఉంది అంటూ సాగిన పించన్ల పంపిణీ లబ్దిదారుల్లో నూతన ఆప్యాయతను అలవరిచింది..ఈ సందర్బంగా నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 1 వతేది ఉదయాన్నే ఇంటింటికీ ప్రతి లబ్దిదారుడికి పింఛన్లు అందేలా సచివాలయ సిబ్బందికి ప్రత్యేక సూచనలు సలహాలు ఆదేశించినట్లు తెలిపారు.కానీ ఒకటిన ఆదివారం శెలవు కావడంతో ఒకరోజు ముందే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేయాలంటూ ఆదేశాలు జారీ చేయడం లబ్దిదారుల్లో సంతోషాన్ని కలిగించింది అని అన్నారు. తెల్లవారుజామున నాలుగు గంటలకే పింఛన్లు పంపిణీ మొదలైనట్లు తెలిపారు.వర్షం పడుతున్న కూడా సచివాలయం సిబ్బంది స్థానిక నాయకులు ఏ మాత్రం లెక్క చేయకుండా ఫించన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.మొత్తం 91 మంది సిబ్బంది 3 సూపర్ వైజర్స్ తో స్థానిక నాయకులు కార్యకర్తలతో కోలాహలంగా పంపిణీ చేశారు.మొదటిగా రోగులకు, వికలాంగులకు పించన్లు పంపిణీ చేశారు. మొదటి రోజునే శతశాతం ఫించన్లు పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. అనివార్య కారణాల వల్ల ఎవరైనా మిగిలిపోతే రెండోరోజు పంపిణీ చేయునట్లు తెలిపారు.9 గంటలకు 85 శాతం పించన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.దివ్యాంగులు, కుష్ఠు, వైకల్యం ఉన్నవారికి రూ.3 వేల నుంచి రూ.6 వేలు ఇచ్చామని. కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి, డయాలసిస్ ఇదితర కేటగిరిల వారికి రూ.5 వేల నుంచి రూ.10 వేలు . పక్షవాతంతో మంచానికే పరిమితమైన వారికి రూ.5 వేల నుంచి ఏకంగా రూ.15 వేలు ఇచ్చామన్నారు. అర్బన్‌లో 4809 పింఛన్లు ఉన్నాయని అందుకుగాను 3,31,81000 రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.

విడవలూరులో కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-విడవలూరు : మండల కేంద్రమైన విడవలూరులోని జడ్పీ హైస్కూల్లో జడ్పీ హైస్కూల్లో మనసేవ సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు మోడరన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. మండలం లోని రామతీర్థం ఊటుకూ పార్లపల్లి వావిళ్ళచర్ల ముదివర్తే గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు వీరికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 20 మందికి ఆపరేషన్ కొరకు నెల్లూరుకు తరలించారు. టెక్నీషియన్ ప్రసాద్ రావు మనసేవ అధ్యక్షులు దేవుళ్ళ శ్రీనివాసులురెడ్డి బి.వ.శ్రీనివాసులు నేరెళ్ల రమణయ్య సిబ్బంది భార్గవి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన నేలటూరు మత్స్యకారులు

విశాలాంధ్ర-ముత్తుకూరు : నెల్లూరు రూరల్ డిఎస్పిగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఘట్టమనేని శ్రీనివాసరావును ఆదివారం మండలంలోని నేలటూరు పాలెం మత్స్యకార పెద్దలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఘట్టమనేని శ్రీనివాసరావు గతంలో కృష్ణ పట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వ హించారు. మత్స్యకార గ్రామాలతో ఆయనకు మంచిసంబంధాలు ఉన్నాయి. బదిలీపై రూరల్ డిఎస్పీగా వచ్చినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని మత్స్యకార కాపులు కనకయ్య, ప్రభాకర్, చంచం గారి పోలయ్య, సురేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమం నేలటూరు పాలెం టిడిపి నాయకులు జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగింది. కృష్ణపట్నం సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడాలని తాము కోరినట్లు మత్సకారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుత్యం ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు ఎస్సై విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

నేల బావిలో పడిన గేదెను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పట్టణంలోని కేసర గుంట కాలనీ, గౌతమ్ స్కూల్ సమీపంలో ఉన్న నేల బావిలో ఆదివారం గేదే పడి, విలవిల లాడుతున్న ఘటనను స్థాని కుడు వీరాచారి గుర్తించారు. హుటాహుటిన అగ్నిమాపక శాఖ వారికి విషయాన్ని తెలియ జేశారు. ఫైర్ అధికారి బి .వెంకటేశ్వర్లు. ఎల్ ఎఫ్ ఎం. బి. పూర్ణచంద్రరావు తమ సిబ్బందితో ఆగ మేఘాలపై నేలబావి దగ్గరకు వచ్చి, తాళ్ల సహాయంతో , చాకచక్యంగా గేదెను బయటకు తీశారు.. దీంతో గేదే ప్రాణాలను కాపా డిన అగ్నిమాపక శాఖ సిబ్బందిని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది కె. అజయ్ కుమార్, జి. రమేష్, ఆర్. రమేష్, కె .రమేష్ లు పాల్గొన్నారు.

విద్యతోనే గిరిజన యువత జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గొలగమూడి లో సింహపురి వైద్య సేవ సమితి ఆధ్వర్యంలో గిరిజన యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి పై చైతన్య సదస్సు ఆదివారం జరిగింది. ఈ సదస్సులో ప్రముఖ గిరిజన నాయకులు స్టేట్ ఆడిట్ ఆఫీసర్ ఎక్స్ పిఓ వెంకటేశ్వర్లు,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గంధల్లా శ్రీరాములు సింహపురి వైద్య సేవా సమితి డైరెక్టర్ గిరిజన అండ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్య క్షులు పులి చెంచయ్య జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులుపొట్లూరుశ్రీనివాసు గిరిజనుల సంక్షేమ సంఘం జిల్లా చైర్మన్ బి ఎల్ శేఖర్ యానాది సమైక్య సీనియర్ నాయకులు ఈగ రామయ్య పాల్గొని అమూల్యమైన సందేశాలిచ్చారు. గిరిజన యువత విద్యతోనే మన జీవితాలు బాగుపడతాయని అందుకని ప్రతి ఒక్కరూ కచ్చితంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గిరిజన నాయకు లందరూ ముక్తకంఠంతో చెప్పారు. అనంతరం జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గిరిజనుల అభివృద్ధి కోసం విద్య వైద్యం అందించుటలో సింహపురి వైద్య సేవాసమితి అన్నివేళలా మీకుఅందుబాటులోఉంటుందనిదీనిని అందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు.గిరిజనుల సర్వతో ముఖాభివృద్ధికి ఎల్లవేళలా మేము అందరం కూడా అందుబాటులో ఉంటామన్నారు. కనుక చదువుకున్న యువత సేవలను వినియోగించు కోవాలని కోరారు. ఇంత మహ త్తరమైన కార్యక్రమాన్ని కండక్ట్ చేసిన సింహపురి వైద్య సేవసమితికి గిరిజన నాయకులందరూ అభినందనలు తెలియజేశారు.

ట్రాన్స్‌ఫారం ధ్వంసం.. పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర:- మనుబోలు : కొలనుకుదురు గ్రామా నికి చెందిన టిడిపి నాయ కుడు రైతు కసిరెడ్డి సునీల్ రెడ్డి పొలంలో ఏర్పాటు చేసిన 63 కెవిఎ ట్రాన్స్ఫా రం శనివారం రాత్రి దొం గలు ధ్వంసం చేశారని ఆదివారం మనుబోలు పోలీస్ స్టేషన్లో రైతు ఫిర్యాదు చేశారు. పొలంలో రైతులు విధ్వంసం సృష్టించి ట్రాన్స్ఫర్‌ని ధ్వంసం చేసి అందులోని కాపర్ తీసుకువెళ్లారని ఫిర్యాదులు తెలిపారు. దీంతో రైతుకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఎస్సై రాకేష్ దొంగలను పట్టుకుంటామని హామీ ఇచ్చారు.

పింఛన్ నిలిపిన కాకాణి ..మంజూరు చేయించిన సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: మండలంలోని బండేపల్లి గ్రామంలో గత వైసీపీ ప్రభు త్వంలో నలుగురి పెన్షన్ ఆపివేశారు. ఈ విషయాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే మంజూరు చేయించారు. సెప్టెంబర్ నెల పెన్షన్ ఆగస్టు 31వ తేదీన టిడిపి నాయకుల చేతుల మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. పెన్షన్ దారులు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుకు సర్వే పల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడత మస్తానయ్య, ఉడతా రాజేంద్ర, ఉడత రవి, ఉడత రాజగోపాల్, ఉడతా మురళి, ఆవుల విజయ్ బాబు,మేకల నాగరాజు, చేవూరు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మాజీ సీఎం వైఎస్ ఆర్ వర్ధంతికి నివాళి

విశాలాంధ్ర -రాపూరు : ప్రియతమ నాయకులు,మాజీ ముఖ్యమంత్రి డా"వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎంపీడీఓ ఆఫీస్, గ్రంధాలయం ముందు వున్న రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి సోమవారం ఉదయం పూలమాలలు వేసి నివాళులర్పిస్తామన్నారు. కావున మండ లంలోని వైస్సార్సీపీ జడ్పీటీసీలు,ఎంపీటీసీలు,సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాపూరు మండల వైసిపి అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జీ దందొలు లక్ష్మీనారాయణ రెడ్డి పిలుపు నిచ్చారు.

ఎస్ఐను కలిసిన గురిందపూడి టిడిపి నాయకులు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రాకేష్‌ను టీడీపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. వారిలో గురివిందపూడి టీడీపీ నాయకులు చెన్నూరు.సుధీర్ రెడ్డి, సర్వేపల్లి.శివకుమార్, మోమిడి.ప్రసాద్, ముదివర్తి.చిన్న, ముదివర్తి.నాగరాజు తదితరులు ఉన్నారు.

కోదండ రామాపురంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :నెల్లూరు నగరం కోదండ రామాపురం లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. జనసేన నాయకులు పెద్ది శెట్టి వెంకట కిరణ్ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అంద జేశారు. కార్యక్రమంలో డాక్టర్ కత్తి తిరుమల, డాక్టర్ ప్రేమ్ దీప్ పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పూసల లక్ష్మీ మల్లేశ్వరరావు, చెక్కా మనోహర్, పత్తి రాము, గణేష్, మురళి, భార్గవ్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటర్ ట్యాంక్‌లు పరిశుభ్రత

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చి నగరపంచాయితీ పరిధిలో ఉన్న మొత్తం 13 వాటర్ ట్యాం కులలో 4 వాటర్ ట్యాంక్ లు వర్కింగ్ పొజిషన్‌లో ఉండగ మిగిలిన 9 శిధిలావస్థలో ఉన్నా యి.వీటిలో ఖాజా నగర్ ట్యాంక్ 1.20వేల లీటర్లు కెపాసిటీ,పార్క్ -90,000 లీటర్లు,మంగలి కట్ట 60,000, వవ్వేరు శిధిలావస్థలో వాటర్ ట్యాంక్ పనిచేస్తుంది. ఇక మిగిలినవి అండర్ వాటర్ బోర్ పాయింట్స్ 80 ఉన్నాయి.వీటిలో కూడా 08 బోర్ పాయింట్స్ అండర్ వాటర్ లెవల్స్ తగ్గి నిరుపయోగంగా మారాయి. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని సిజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందు జాగ్ర త్తగా నగరంలో ట్యాంక్‌లు శుభ్రం చేసి బ్లీచింగ్ ద్రావణం పిచికారి పనిని నగర పంచాయితీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి చేపట్టారు. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేస్తున్నామన్నారు.

సెంట్రల్ లైటింగ్ స్తంభానికి ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దు

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం: పట్టణంలోని ముంబై జాతీయ రహదారి డివైడర్‌పై ఉన్న సెం ట్రల్ లైటింగ్ స్తంభాలకి ఎటు వంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయ వద్దని నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సెంట్రల్ లైటింగ్ స్తంభాలకి ఫ్లెక్సీలు ఏర్పాటుతో తిరంగా విద్యుత్ లైట్లు చెడిపోతున్నాయని తెలిపారు.పంచాయతీ ఆదాయం తక్కువైన పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలి కాబట్టి రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలన్నారు.

వైయస్ఆర్ 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం : వైయస్సార్ పార్టీ కార్యాలయంలో 2వ తేదీ ఉదయం10 గంటలకు మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతిని జరుపబడునని వైసీపీ మండలఅధ్యక్షుడు పరిటాల వీరస్వామి ప్రకటనలో తెలియజేశారు. మండలం లోని అన్ని గ్రామాలలో వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు రాజ శేఖర్ రెడ్డివర్ధంతిని ఉదయం 9 గంటల ముగించుకొని వైసీపీ కార్యాలయానికి వచ్చి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

కావలి తుమ్మలపెంట రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం

నిర్లక్ష్యానికి అంతిమయాత్ర పేరుతో భారీ ర్యాలీ

రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర -కావలి : దశాబ్దాల నిర్లక్ష్యానికి నిలువుటద్దం కావలి తుమ్మలపెంట రహదారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కావలి తుమ్మలపెంట రోడ్డు తారు రోడ్డుగా మారింది. తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కొన్నేళ్లపాటు రోడ్డు నిర్వహణ మర్చిపోయాయి. అదేవిధంగా పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్న రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఈ రోడ్డు గురించి కనీసం ఎక్కడా కూడా వినతి పత్రం ఇచ్చిన దాఖలాలు లేవు. నిర్లక్ష్యానికి తుమ్మలపెంట రోడ్డు అడుగుకు గుంత లెక్కన పడి ఆ రోడ్డుపై ప్రయాణం అంటేనే నరకం అనే భావనకు 15 గ్రామాల ప్రజలు వచ్చేశారు. ప్రతి ఎన్నికలో కావలి తుమ్మలపెంట రోడ్డు ఓట్లు కురిపించే సాధనంగా మారింది. రాష్ట్రంలో టిడిపి మళ్లీ అధికారంలోకి రావడంతో కావలి తుమ్మలపెంట రోడ్డు పనులకు మోక్షం కలిగింది.

భారీ ర్యాలీ : అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో తీరప్రాంత గ్రామాల్లో హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు ఆదివారం కావలి తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కావలి నుంచి తుమ్మలపెంట వరకు 9 కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఆఖరుకు రోడ్డు పని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. గాంధీ జయంతి రోజున అల్లూరు రాజుపాలెం రోడ్డు ప్రారంభిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

జర్నలిస్టుల ఇళ్లస్థలాలకై ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి వినతి

విశాలాంధ్ర-విడవలూరు :మండలంలో పనిచేసే ప్రింట్ మీడియా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలకై ఆదివారంకోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నెల్లూరులోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినత పత్రం అందజేశారు.గత పదిహేన సంవత్సరంనుండి విడవలూరు మండలంలో ప్రింట్ మీడియాలో పనిచేస్తున్నామని తమకు ఇళ్ల స్థలాలు కావాలని అలాగేపిల్లల చదువులకుకొరకు కార్పొరేట్ కళాశాలలో రాయితీ కల్పించాలనికోరగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సానుకూలంగా స్పందించితప్పకమీరు అడిగిన సహాయాన్ని నెరవేరస్తానని హామీ ఇవ్వడంతో జర్నలిస్టులో సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన జర్నలిస్టులు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట :మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూ నెల్లూరు : సనాతన హైందవ ధర్మం వేద సంస్కృతి,ఆగమశాస్త్రాలను కలగలిపి రాష్ట్రంలోఆలయాలఅభివృద్ధికి పెద్దపీట వేస్తూ, హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్రదేవాదాయ,ధర్మదాయశాఖ మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. సంగం మండలం వంగల్లు గ్రామంలోని శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయ మహా కుంభాభిషేక పూజా కార్యక్రమాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రి,ఎంపీకి మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు పూర్ణకుంభ స్వాగతంపలికారు. వన మహోత్సవంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఆనంరామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన విశిష్టతగల భీమలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం,కుంభాభిషేక పూజల్లోపాల్గొనడంపూర్వజన్మ సుకృతమన్నారు.గ్రామస్తులు,దాతలుఆలయాన్నిపునర్నిర్మిచుకోవడంసంతోషంగాఉందన్నారు. రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ఏడు పెద్ద ఆలయాలతో పాటు ఎ కేటగిరీకి చెందిన 231దేవాలయాల్లో ఆహ్లాదకర వాతావరణం, భక్తి భావం ఉట్టిపడేలా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆలయాల్లో రుచికరమైన, నాణ్యమైన ప్రసాదం భక్తులకు అందిస్తామని,ప్రసాదం తయారీలోఏగ్రేడ్ పదార్థాలని వినియోగించేలా ఆదేశాలిచ్చినట్లు చెప్పారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 5400 ఆలయాలకు ధూప దీప నైవేద్యం స్కీం ద్వారా ఇచ్చే5 వేలనుఈ నెల నుంచే 10,000 అందజేస్తున్నామని 50 వేలకు పైగా ఆదాయం కలిగిన ఆలయాల్లో అర్చకులకు ఇచ్చే 10వేలను రూ. 15వేలుగా ఈ నెల నుంచేఅందజేయనున్నట్లు మంత్రి చెప్పారు. టిటిడి శ్రీవాణి ట్రస్ట్వారానూతనఆలయాలకు ఇచ్చే 10 లక్షలు ఆర్థిక సహాయాన్ని 20 నుంచి 25 లక్షలు లోపు అందించాలని ముఖ్యమంత్రిఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంటు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఆలయాల్లో ఇలాంటి ఉత్సవాలు, ఆలయాల అభివృద్ధి అనే విషయాలను అసలు చూడలేదన్నారు. తొలిసారిగా సంగం మండలం వంగల్లుగ్రామంలో కుంభాభిషేక పూజల్లో పాల్గొనడం మనసుకు చాలాసంతృప్తిగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆలయాలన్నీ సరికొత్త శోభను సంతరించుకోనున్నాయనిచెప్పారు.సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోఆత్మకూరు ఆర్డీవోమధులత, డిఎఫ్ వో చంద్రశేఖర్, తాసిల్దార్ సోమ్లానాయక్, ఆలయచైర్మన్ రఘురామయ్య, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్చైతన్య, దాతలు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1 ఉద్యోగులపాలిట విద్రోహదినం - బిటిఏ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యోగుల పాలిట విద్రోహదినంసెప్టెంబర్ 1 పురస్కరించుకుని బిటిఏనెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసా9ద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా విచ్చేసిన బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఉద్యోగుల పాలిట భూతం లాంటి సిపిఎస్ విధానం అమల్లోకి వచ్చిందని, అప్పటినుంచి ఉద్యోగులకు ఉపాధ్యాయులకు భద్రత లేదని భరోసా లేదని, 30సంవత్సరాలు పైగా సర్వీస్ చేసిన వారి కుటుంబాలకు రక్షణలేకపోవడం దుర్మార్గమని, ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్యమాట్లాడుతూ దశాబ్ద కాలం పైగా ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వాలు పట్టించుకోకుండా జిపిఎస్/ యుపిఎస్ విధానాలు తీసుకురావడం దుర్మార్గమని తెలిపారు. తర్వాత పిఎఫ్ ఆర్‌డిఏ, జిపిఎస్ యుపిఎస్ జీవో పత్రాలను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో ఆది నారా యణ మాల్యాద్రి,మనోజ్ ,బ్రహ్మయ్య ,తిరుపతయ్య, రఘు, ఖాజా రహమతుల్లా,మల్లికార్జున, మాధవ, రాజశేఖర్, చెన్నకేశవ ,చక్రపాణి, రవీంద్రనాథ్, రాంబాబు, శివ నాగులు, శంకరయ్య , రవి,యేసయ్య, వెంకటేశ్వర్లు ,శ్రీనివాసులు, హరి, బాబు, బౌద్, హరయ్య, రమేష్ ,పాల్గొన్నారు .

నేడు పాఠశాలలకు సెలవు

విశాలాంధ్ర-ఉదయగిరి:మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలకు తుఫాను కారణంగా సోమవారం సెలవను ప్రకటించాలని స్థానిక మండల విద్యా ధికారి తోట శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల కారణంగా అన్ని ప్రైవేటు పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు, ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్ లకు తెలిపారు. రాష్ట్రంలోని భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లా విద్యాశాఖ అధికారి సెలవు దినంగా ప్రకటించారు. కావున అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీల యాజమాన్యాలు రేపు సెలవు దినంగా ప్రకటించవలసిందిగా కోరారు సెలవు దినము నాడు వర్షాలకు విద్యార్థులు బయటికి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తల్లిదండ్రులకు సూచించారు.

కోన కాలువను శుభ్రపరచిన తెదేపా నాయకులు

విశాలాంధ్ర-ఉదయగిరి:వందల సంవత్సరాలుగా పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తున్న కోన కాలువను టీడీపీ నేతలు మన ఫౌండేషన్ సభ్యులు సోమవారం శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తున్న సంజీవని లాంటి కోన కాలువ మరమ్మతులకు నోచుకోక పూడిపోయి నీళ్లు సరిగా పారడం లేదు. దీంతో పట్టణ ప్రజలు సుమారు మూడు కిలోమీటర్లు వెళ్లి నీళ్లు తెచ్చుకోవలసిన దుస్థితి ఏర్పడింది. స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో కోన తొట్టి కాలువను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లారు. ఈ మేరకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మట్ల రామయ్య లక్ష్మయ్య ఆర్యవైశ్య నాయకులు గూడూరు వెంకటేశ్వరరావు షేక్ మహబూబ్ బాషా కరీం హర్షద్ రహాతు జానీ బాబు కాంతారావు ఖాన్ సా తదితరులు పాల్గొన్నారు.

నైతికతే నిజమైన స్వేచ్ఛ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన జమాతే ఇస్లామి హింద్

విశాలాంధ్ర -కావలి : సమాజంలో జరిగే అనైతిక, అసాంఘిక, అశ్లీల అరాచక అశాంతి, పనులకు వ్యతిరేకంగా నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే నిదానదంతో జమాతే ఇస్లామీ హింద్ కావలి శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఒక ఉద్యమం నిర్వహిస్తుందని ఇది కావలి ప్రాంతంలో నిర్వహిస్తున్నట్లు జమాతే ఇస్లామి హింద్ కావలి కన్వీనర్ ఫాతిమా మహమ్మద్ తెలిపారు. పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆమె ఆ సంస్థ సభ్యులు ఆద్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ దేశంలో ,రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అనైతిక అసాంఘిక ,అస్లీల, అరాచక పనులను వ్యతిరేకిస్తూ విద్యార్థులకు ,తల్లిదండ్రులకు ,ప్రజలకు సమాజానికి తెలియజేయడమే నైతికత నిజమైన స్వేచ్ఛ అన్నారు. ఈ ఉద్యమం కుల ,మత ,భాష లింగ ,వర్గం, బేదం లేకుండా అందరికీ ఈ సందేశాన్ని అవగాహన కార్యక్రమాల ద్వారా తెలియజేస్తామన్నారు. విద్యార్థిని విద్యార్థులతో సమావేశాలు నిర్వహించటం విద్యార్థులు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహణ విద్యావేత్తలతో సమావేశాలు ,విధుల్లో కార్నర్ మీటింగ్స్ ,డోర్ టు డోర్ కార్యక్రమాలు, పాంప్లెట్ పంపిణీ,పోస్టర్లు అతికించే కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యం చేస్తామని

తెలిపారు. అలానే మహిళలపై జరుగుతున్న సంఘటనలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా కఠిన శిక్షలు లేకపోవడంతో ఈ ఘటనలు పునరావృతం అవుతున్నాయని తెలిపారు . ప్రభుత్వాలు కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించవచ్చు అన్నారు. ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు మా సంస్థ ద్వారా చేసే ఈ కార్యక్రమానికి మహిళా మణులు, స్వచ్ఛంద సంస్థలు ,మహిళా సంఘాలు కలసి వచ్చి సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ కావలి కార్యవర్గ కార్యవర్గ సభ్యులు బుష్ర ,నూర్జహాన్ ,షాహినా, హబీబా, ఇస్మత్, సమయ్య, షకీలా, తదితరులు పాల్గొన్నారు.